విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 18, ఆగష్టు - 2024 | 8 పేజీలు

గ్యాస్ సిలిండర్ పేలి తల్లి, ఇద్దరు పిల్లలు మృతి

- శోకసముద్రంలో తొగటవీధి

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణం కొత్తపేటలోని తొగటవీధికి చెందిన రమాదేవి ఇంట్లో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి రమాదేవి ఆమె కుమారుడు ప్రభుమనోహర్, కుమార్తె యశస్వినిలు అక్కడకక్కడే కాలి బూడిదయ్యారు. ఈ గ్యాస్ స్టవ్ పేలుడు పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ స్టవ్ పేలితే అందరూ ఒకేసారి మరణించడం పట్ల రకరకాలుగా చర్చించుకుంటున్నారు. సంఘటనా స్థలాన్ని రాయచోటి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ నరసింహారెడ్డి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

శోకసముద్రంలో తొగటవీధి :
రాయచోటి పట్టణం తొగటవీధిలో గ్యాస్ సిలిండర్ పేలి చనిపోయిన తల్లి ఇద్దరు బిడ్డలను చూసి మృతుల బంధువులు తోటవీధిలోని ప్రజలు శోకసంద్రంలో

2

అన్నమయ్య జిల్లా..
ఆదరణలేని కరువు ఖిల్లా..!

వైసీపీ హయాంలో నిర్లక్ష్యం.. అభివృద్ధికి లేదు మోక్షం
వ్యవసాయ ఆధారితం..కావాలి ప్రోత్సాహం
మంత్రి మండిపల్లి ముంచుతారా..తేల్చుతారా..?
టిడిపి ప్రభుత్వంపై ప్రజానీకం కోటి ఆశలు...

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంపై అన్నమయ్య జిల్లా ప్రజల అభివృద్ధిపై కోటి ఆశలు చిగురిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో ఆశించిన అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కావడంతో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. అన్నమయ్య జిల్లా కరువుకు ఖిల్లా. ఇలాంటి చోట పరిశ్రమలతో ఉపాధికి పెద్దపీట వేసేందుకు ప్రణాళికలు అధికార పార్టీ నాయకులు రూపొందించాలి. జాతీయ రహదారుల పనులు మొదలుకొని సాగునీటి ప్రాజెక్టులకు పూర్తిగా నిధులు తీసుకొచ్చేలా మంత్రి, ఎమ్మెల్యేలు కృషి చేయాలి. జిల్లాలో ప్రతిసారి కరువు పరిస్థితులతో వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటున్న పరిస్థితుల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతో పాటు ప్రత్యేకంగా గ్రానైట్ మంగంపేట బెరైటీస్, చేనేత పరిశ్రమ, కోయ బొమ్మలు, మట్టి బొమ్మల, తయారీలో జిల్లాకు విశేష గుర్తింపు ఉంది. అంతేకాకుండా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల్లో స్థలం ఉంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాకు సంబంధించి అభివృద్ధి పనులతో పాటు జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రముఖ విద్యాసంస్థలను తీసుకురావడం మొదలు అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది. జిల్లా మంత్రి



మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరు అభివృద్ధి కార్యక్రమాలకు పాటుపడాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లాలోని జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయడం ద్వారా వాహనదారులకు సౌకర్యాలు వణుగురుతాయి. ప్రధానంగా రేణిగుంట నుంచి కడప గ్రీన్ హైవే పనులు ఆరు నెలల కిందటే రాజంపేట వద్ద ప్రారంభమయ్యాయి. వీటితోపాటు తిరుపతి, మదనపల్లె, పీలేరు, కర్నూలు, చిత్తూరు ప్రధాన రహదారి విస్తరణ, రాయచోటి టు వేంపల్లి, వేంపల్లి, పొద్దుటూరు, చాగలమర్రి రహదారుల పనులను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టడంతో పాటు నిధులు స్పీడుగా అందించడం అవసరం. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ రోడ్డు దెబ్బతిన్న నేపథ్యంలో మరమ్మతులు చేయడం ఎంతో అవసరం.

జిల్లా కేంద్రం అభివృద్ధికి నిధుల అవసరం :అన్నమయ్య జిల్లాగా రూపుదిద్దుకున్న రాయిచోటిలో అనేక అభివృద్ధి పనులకు నిధులు అవసరం. కొత్త కలెక్టరేట్‌తో పాటు వివిధ విద్యా సంస్థలు, కేంద్రీయ విద్యాలయం, పీజీ కళాశాల ఇలా చెబుతూ

2

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించండి :జేసీ ఆదితిసింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకుని, వాటి లక్ష్యాలను సాధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పనపై జిల్లా అధికారులతో నిర్వహించిన ఒక్క వర్క్‌షాపులో జాయింట్ కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒకరోజు పాటు జరగనున్న ఈ వర్క్‌షాపులో 45 శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విజన్ ఆంధ్ర 2047 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికను రూపొందించు కోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటికి అమలు చేయడానికి ఐడియాస్ తో యాక్షన్ ప్లాన్ రూపొందించి సెప్టెంబర్ 15 సబ్మిట్ చేయాలన్నారు. పేదరిక నిర్మూలన, సోషల్ అండ్ ఫిజికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, జీవన ప్రమాణాలు పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి రూ.59,472 కోట్ల నుంచి రూ. కోట్ల1,19,620 మేరకు పెరిగేలా అభివృద్ధి వ్యూహాలను రచించాలన్నారు. జిల్లాలో అరటి పంట ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందు వలన వాటిని జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసి ఆదాయం పెంచే విధంగా ఆలోచించాలన్నారు. పశుసంవర్ధక శాఖ సంబంధించి పాడి పరిశ్రమ అభివృద్ధి, పాల ఉత్పత్తుల తయారీ, పొట్టేళ్ల పెంపకం వంటి అంశాలపై దృష్టి

2

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం :రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి

జిల్లాలో ఘనంగా ఏపీయూడబ్ల్యుజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజానికి నాలుగవ స్తంభమైన జర్నలిస్టులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టుల యూనియన్ ఏపీయూడబ్ల్యుజే అని ఆయన ప్రశంసించారు. శనివారం ఏపీయూడబ్ల్యుజే 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని జడ్పీ కార్యాలయం ఆవరణంలో మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న విజయసేవా సమితి నిరాశ్రయుల వసతి గృహంలోని అభాగ్యులకు, వృద్దులకు పండ్లు, బ్రెడ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపీయూడబ్ల్యుజే అతిపెద్ద

జర్నలిస్టుల యూనియన్ అన్నారు. యూనియన్ మొదలైనప్పటి నుంచి జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న అతిపెద్ద యూనియన్‌గా ఆయన అభివర్ణించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణలను నిక్కచ్చిగా అందించే జర్నలిస్టుల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అందే పథకాలను చేరువ చేస్తామన్నారు. పటిష్టమైన భద్రతా చర్యలను తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. రాబోయే కాలంలో యూనియన్ తరపున అనేక సేవా కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల హక్కుల పైన ప్రభుత్వంతో నిరంతర చర్చలు జరిపి న్యాయం చేసే దిశగా ముందుకు పోతామన్నారు. జర్నలిస్టులకు రావాల్సిన ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి

2

అమూల్ డెయిరీని కొనసాగించాలి - పాడిరైతులను కాపాడాలి

ప్రభుత్వం పాడిరైతులపైన రాజకీయం చేయడం సరికాదు
ఆమూల్ డైరీని సాగనంపడానికి కంకణం కట్టుకున్న ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి ఈశ్వరయ్య

విశాలాంధ్ర-మదనపల్లి : అమూల్ డైరీని యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు చిప్పిలి సమీపంలో ఉన్న అమూల్ డైరీ ముందు పాడిరైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల పేరుతో,సచివాలయం సిబ్బంది,వెటర్నరీ డాక్టర్లు కలిసి, వాలంటీర్లతో అమూల్ డైరికి పాలు సేకరించారన్నారు. అమూల్ డైరీ వల్ల పాడి రైతులకు మంచి రెట్లు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చాక అమూల్ డైరీని సమస్యల్లోకి నెట్టుతుందన్నారు. గత ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు అమూల్ డైరీ నుండి పాలు కొనుగోలు చేసేదని,ఈ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు పాలు కొనుగోలు చేయడం మానేసిందన్నారు. ఈ నేపథ్యంలో అమూల్ డైరీలో సేల్ పడిపోవడంతో యాజమాన్యం పాడి రైతులకు రెట్లు తగ్గించారని, పాలు కొనుగోలు కూడా తగ్గిస్తున్నట్లు డైరీ యాజమాన్యం చెబుతున్నారని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రామానాయుడు మాట్లాడుతూ వైసిపి, టిడిపి రాజకీయ కక్షలకోసం పాడిరైతులను బలిచేస్తున్నారన్నారు. కక్షా రాజకీయాల కోసం రైతులను బలిచేయడం సరికాదని, అమూల్ డైరీ

2

గ్యాస్ సిలిండర్ పేలి తల్లి, ఇద్దరు పిల్లలు మృతి

(మొదటి పేజీ తరువాయి
మునిగిపోయారు. ప్రతి ఒక్కరూ చనిపోయిన పిల్లలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి పట్టణం కొత్తపేటరోడ్ లోని తొగటవీధిలో గ్యాస్ సిలిండర్ పేలి తల్లి ఇద్దరు బిడ్డలు మరణించిన సంఘటన స్థలాన్ని శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. మరణించిన తల్లి బిడ్డలను చూసి మంత్రి చలించి పోయారు. వారి మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై విచారణ చేపట్టాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించండి :జేసీ ఆదితిసింగ్

(మొదటి పేజీ తరువాయి
పెట్టాలని ఆదేశించారు. జిల్లాను పారిశ్రామిక రంగంలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలన్నారు. సున్నపు రాయి యురేనియం వంటి విలువైన ఖనిజాలు సమృద్ధిగా ఉన్నందున మైనింగ్ మరియు సంబంధిత పరిశ్రమలను విస్తరించడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో సిమెంట్, టెక్స్‌టైల్ పంచదార వంటి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పించి ఆర్థిక స్థిరత్వానికి తోడ్పాటునందించాలన్నారు. జిల్లాలో గండికోట, సిద్దవటం కోట, ఒంటిమిట్ట పుష్పగిరి దేవాలయాలు వంటి చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాలలో మరిన్ని మౌలిక వసతులు కల్పించి ఆదాయ వనరులు సృష్టించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి డిపార్ట్మెంటల్ ఆక్టివిటీస్ చేయడానికి 9 మంది నోడల్ ఆఫీసర్స్‌ను కూడా నియమించడం జరిగిందన్నారు. అంతకు ముందు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ విజన్ ఆంధ్ర 2047 ప్రణాళిక లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు, డి.ఆర్.డి.ఎ పి.డి ఆనంద్ నాయక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి, డిపిఓ ప్రభాకర్, జిల్లా విద్యాధికారి అనురాధ, మెప్మా పీడీ సురేష్, ఎన్.ఐ.సి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం :రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి

(మొదటి పేజీ తరువాయి

చేస్తామన్నారు. పుట్టగొడుగుల్లా వచ్చిపోయే జర్నలిస్టు యూనియన్లను నమ్మవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డితో పాటు రామాంజ నేయరెడ్డి, దేవేంద్రాచారి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శివరాం, బాలకృష్ణారెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు శ్రీనువాసులు, భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, సబ్ ఎడిటర్స్ రాజు, బాలవెంకట రెడ్డి, రమణ, భాష, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణలేని కరువు ఖిల్లా..!

(మొదటి పేజీ తరువాయి)

పోతే అనేక అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. తంబళ్లపల్లె ప్రాంతంలో వాటర్ గ్రిడ్‌కు సంబంధించి రాయచోటిలో శిల్పారామం, నగరవనం ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు ఆవశ్యకత ఎంతో ఉంది.

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కొరత...

అన్నమయ్య జిల్లా సస్యశ్యామలం కావాలంటే సాగునీటి అవసరం చాలా ఉంది. దీనికి సంబంధించి వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా, గాలేరీ నగరి, ప్రాజెక్టులకు సంబంధించి కాలువలు అన్నమయ్య జిల్లా లో వెళు న్నాయి. ఇందుకు సంబంధించి గాలేరు నగరి ప్రాజెక్టు కాలువలు సుమారు 540 కోట్లతో పనులు జరుగుతుండగా, హంద్రీనీవా కు సంబంధించి 1240 కోట్లకు పైగా అగ్రిమెంట్లు పూర్తి చేసుకుని పనులు చేపడుతున్నారు. ఇలాంటి తరుణంలో ఎక్కడికక్కడ నిధులను తీసుకురావాల్సిన అవసరం ఉంది. గత రెండేళ్ల క్రితం కొట్టుకు పోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం మొదలుకొని పింఛ ప్రాజెక్టు పూర్తి చేసేలా నిధులు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలి. అలాగే ముదివేడు, శ్రీనివాసపురం రిజర్వాయర్లను, పూర్తిస్థాయిలో నీటితో నింపడం జిల్లాలోని అన్ని చెరువులను నీటితో నింపేలా ప్రణాళికలు రూపొందించేలా జిల్లా ఎమ్మెల్యేలంతా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆశిస్తున్నారు.

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వసతులున్నాయి...

జిల్లాలో ప్రధానంగా మంగంపేట బె రైటీస్ దేశంలోనే ప్రసిద్ధి చెందింది. పుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు కూడా నిర్ధారించారు. ఇలాంటి పరిస్థితుల్లో పెద్ద ఎత్తున బెరైటీస్‌తో పాటు పుల్లరిన్ నిక్షేపాలు వెలికి తీస్తే భారీ ఆదాయం జిల్లాకు వస్తుంది. మదనపల్లె ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే పలు పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉంది. మదనపల్లెలో మట్టి బొమ్మల తయారీతో పాటు నీరు గట్టుపల్లి ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు తయారు చేస్తున్నారు. మదనపల్లె, గుర్రంకొండ, చిన్నమండెం, తంబళ్లపల్లె ప్రాంతాల్లో టమోటా మార్కెట్ ప్రసిద్ధి చెందింది. ప్రధానంగా మదనపల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో టమాటా ఆధారిత పరిశ్రమలు, రాజంపేట రైల్వే కోడూరు ప్రాంతంలో బొప్పాయి అరటి ఆధారిత పరిశ్రమలను నెలకొల్పితే చాలా ప్రయోజనం ఉంటుంది.అంతేకాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. జిల్లాలో పీలేరులో ఏపీఐఐసీ పార్కులో పరిశ్రమలు పెట్టేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయి జాతీయ రహదారి ఆనుకొని ఉండటం కూడా కలిసి వచ్చే అవకాశం ఎంతో ఉంది. వీటి న్నిటిపై మంత్రి మరియు ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నమయ్య జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షమీవుల్లా పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మసముద్రం జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకాంప్లెక్స్ సముదాయంలో పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించాలని అదేవిధంగా పిఎం శ్రీ పాఠశాల లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి సూచనలు తెలియజేశారు తిమ్మసముద్రం ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించడం జరిగినది. బోధనలో మెలుకువలు, గుణాత్మక విద్య, శిక్షక సప్త మొదలు అంశాలను క్షుణ్ణంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 బీ వెంకటేష్ నాయక్ , మండల విద్యాశాఖ అధికారి 2 ఎం రవీందర్ నాయక్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీజీకే రామచంద్ర , సుమలత, జయన్న, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కలకత్తా ఘటనకు నిరసనగా వైద్య సేవలు బంద్

విశాలాంధ్ర -కడప : కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి పూట విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్‌పై చోటు చేసుకున్న అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ప్రభుత్వ, ప్రవేట్ వైద్యులు తమ వైద్య సేవలను నిలిపివేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ ఆసుపత్రుల వద్ద తమ నిరసనలను తెలియజేశారు. కడప ప్రభుత్వ వైద్యశాల ఎదుట వైద్యులతో పాటు, జూడాలు తమ ఆందోళనలో కొనసాగించారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అవ్వారు అర్జున్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఫరూక్ మాట్లాడుతూ నిందితుడికి శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యుల ఆందోళనకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఐ.ఎన్. సుబ్బమ్మ, కడప ఎమ్మెల్యే మాధవి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 15 వ డివిజన్ పుట్లపల్లి టిడిపి నాయకులు రెడ్డయ్య యాదవ్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కడప కమిషనర్‌ను కలిసిన సిలాస్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ను శనివారం 5 వ డివిజన్ టిడిపి నాయకులు సిలాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కడప కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మా 5వ డివిజన్ లో పలు సమస్యలు ఉన్నాయని అభివృద్ధి పథంలో ఏదైనా పనులు చేపట్టాలంటే మా డివిజన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరానని తెలిపారు.

కోల్ కతా ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలని డాక్టర్లు నిరసన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు:కోల్ కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం,హత్యకు నిరసనగా శనివారం మండలంలో ప్రభుత్వ జూనియర్ డాక్టర్లు, ప్రయివేటు డాక్టర్లు రమేష్ బాబు, దేవేందర్ రెడ్డి, ఆయేషా,చక్రవర్తి,సాయి, ఓబిలి వెంగల్ రెడ్డి,అయూబ్ ఖాన్ తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)పిలుపు మేరకు 24 గంటలు నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు.త్వరితగతిన భాధిత డాక్టర్ కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.నిరసన సమయంలో అత్యవసర సేవలు కొనసాగిస్తామన్నారు.సెంట్రల్ హెల్త్ కేర్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు.డాక్టర్ల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.చనిపోయిన డాక్టర్ కుటుంబానికి తక్షణం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.దుండగులను వెంటనే అరెస్టు చేయక పోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామన్నారు.ఈ సంఘటన తీవ్రతను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.నిరసన కార్యక్రమానికి ఎన్ జి ఓ,పారా మెడికల్, ఎఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు సంపూర్ణ మద్దతు ఇచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నామని పోలిచెర్ల ఓబులేసు తెలిపారు.

చెరువు ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తులు చేపట్టాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట చెరువు శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపు లైను పనులకు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని మాజీ కల్లుగీత కార్మిక సంఘం డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పైపులైన్ మరమ్మత్తులకు రూ.16లక్షలు పనులు ప్రారంభించామన్నారు. శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా మరమ్మత్తుల పనులు చేపట్టి ఒంటిమిట్ట ఆయకట్టు తాగు, సాగునీరు అందించాలని కోరారు.

చమర్తిని కలిసిన నూతన ఎస్ఐలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజును ఒంటిమిట్ట, సిద్దవటం నూతన ఎస్ఐలు శివప్రసాద్, చిరంజీవిలు మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్‌మోహన్‌రాజు శనివారం ఒంటిమిట్టలో పర్యటించారు. హరిత హోటల్‌లో ఉన్న ఆయనను ఎస్ఐలు కలిశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించాలని అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఎస్ఐలను కోరారు.

అమూల్ డెయిరీని కొనసాగించాలి - పాడిరైతులను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి
రైతులకు మంచి రేట్లు ఇస్తుంటే అలాంటి డైరీని దెబ్బతీసి రైతులకు న్యాయం చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమూల్ డైరీని కొనసాగించి రైతులకు అండగ నిలబడుతుందా లేక అమూల్ డైరీని మూసి వేసి ప్రైవేట్ డైరీలకు మేలు చేకూరుస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ, సిపిఐ చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి బండి చలపతి, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి,మాధవ్,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ శ్రీనివాసులకు టిడిపి నాయకుల సన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా భాధ్యతలు స్వీక రించిన ముత్యాల శ్రీనివాసులును మర్యా ద పూర్వకంగా కలిసిన సుండుపల్లె మం డల టీడీపీ అధ్యక్షులు కళ్ళే.రెడ్డప్ప ఆధ్వ ర్యంలో సుండుపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ తాకినేని శివకుమార్ నాయుడు, సుండుపల్లి మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, సుండుపల్లి మండల ఎస్సీ నాయ కుడు దబ్బేపల్లి. చంద్రమౌళి,సుండుపల్లి మండలం బిసి సెల్ అధ్యక్షుడు బెల్లాల. రమణయ్య, సుండుపల్లె మండల సీనియర్ నాయకుడు శివరామ నాయుడు, సుండుపల్లి మండల ఐటీడీపీ ఎల్ వి రమణ, సుండుపల్లి మండల తెలుగు యువత మాలేపాటి సురేష్ నాయుడు, పార్లమెంట్ జంగం సాధికార సమితి కన్వీనర్ శివ బాలయ్య,గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు సుబ్బరాము, బూతు ఇంచార్జ్,కామిని. జనార్దన, బూత్ ఇంచార్జ్ ఇస్మాయిల్ , కురువపల్లి రవి, మండల వాణిజ్య భాగం కార్యదర్శి మస్తాన్,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి :డీఎస్పీ మురళీనాయక్

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందులో భాగంగా పరిశుభ్రతపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామన్నారు. రోజుకు ఒక పాఠశాల ఎంపిక చేసుకుని ఆయా గ్రామాల పరిధిలోని ఎస్ఐ, విద్యాకమిటీ చైర్మన్, మండల విద్యాశాఖాధికారిల ఆధ్వర్యంలో పరిశుభ్రత చర్యలు చేపడతారన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరి శుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇక దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. బహిరంగ ప్రదేశాలల్లో మద్యం సేవించడం నిషేధమన్నారు. మద్యం దుకాణాల సమీపంలో మద్యం సేవించడం వల్ల అ ప్రాంతంలో అపరిశుభ్రత నెలకొందన్నారు.ఇలాంటివి దృష్టిలో ఉంచుకుని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు. అలాగే ఎల్‌హెచ్‌ఎమ్ఎస్)లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) పద్ధతి వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తామన్నారు. ఎవరైనా ఇంటి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటే అందుకు తమకు సమాచారం అందించాలని, దీని వల్ల వారు తిరిగి ఇంటి వచ్చే వరకు భద్రత కల్పిస్తామన్నారు. అవసరమనుకుంటే సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బిజెపి ప్రభుత్వం పదేపదే అన్యాయం చేయడం మంచిదికాదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: బిజెపి ప్రభుత్వం పదేపదే ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయడం మంచిదికాదని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం మూడు మెట్రో రైల్ ప్రాజెక్టులు మంజూరు చేసిందని, అవి.రు15611 కోట్లతో 44.65 కిలో మీటర్ల పొడవుతో బెంగుళూరు మెట్రో ప్రాజెక్టు 3..రు2954 కోట్లతో 5.46 కిలోమీటర్ల పొడవుతో పూనే మెట్రో ప్రాజెక్టు ఫేజ్ 1.రు12,200 కోట్లతో 29 కిలోమీటర్ల పొడవుతో మహారాష్ట్ర లోని టానే మెట్రో రైల్ ప్రాజెక్టు.కానీ ఆంధ్రప్రదేశ్ కు మొండి చేయి చూపించారన్నారు. విభజన చట్టం షెడ్యూల్ 13 ప్రకారం విశాఖ పట్నం, విజయవాడ లో మెట్రో రైల్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాల్సి ఉంద న్నారు. రూ. 12,727 కోట్ల అంచనాతో విశాఖ మెట్రో,రు 6769 కోట్లతో విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పోయాయన్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం మను గడ టీడీపీపై ఆధారపడి వుంది.చంద్రబాబు చక్రం తిప్పుతాడు అని అందరూ భావించారు.కానీ అది వట్టి దని తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి విశాఖ,విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులను మంజూరు చేయించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-తొండూరు:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల ేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య కోరారు. తొండూరు మండలం సంత కొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగాదేవి పల్లె లో ఇంటిం టా ఫీవర్ సర్వే, కాలువల లో, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. సిద్దయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని అని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దరంగా వేయాలని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమములో యం.ఎల్.హెచ్.పి. నందీశ్వర రెడ్డి. ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి. ఆశా కార్యకర్త వెంకర రమణమ్మ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరగాలి.. నిందితులకు శిక్ష పడాలి

సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు దిశానిర్దేశం

విశాలాంధ్ర-కడప : సకాలంలో సాక్షులను కోర్టుల్లో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు కోర్టు మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్న తాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమ న్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టా లని ఆదేశించారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగా హన పెంపొందించు కోవా లని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీ డింగ్స్ జరిగేలా చూడాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశిం చారు. ప్రతి కోర్టు కాని స్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్‌కు సంబం ధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచు కుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్టు ట్రయల్ సందర్భంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కూడా సమర్థవంతంగా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ లోసారి సుధాకర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ లు డి.భాస్కర్ రెడ్డి, సయ్యద్ హాషం, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల నూతన సీఐగా డి.శ్రీనివాసులు శనివారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఈయన అన్నమయ్య జిల్లా కలకడ నుంచి పోరుమామిళ్లకు వచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతి భద్రతలు పరిరక్షిం చడం జరు గుతుంది అన్నారు. మట్కా జూదం, అక్రమ మద్యం, కోడి పందేలు లాంటి అసాంఘిక కార్యక్రమాలను తీవ్రంగా అణచివేస్తాం అన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలి అన్నారు.

ప్రతి గర్భవతికి పౌష్టికాహారాన్ని అందించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రతి గర్భవతికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందించాలని సిడిపిఓ పద్మా వతి పేర్కొన్నారు. శనివారం రవీంద్ర నగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే గర్భవతి పేరు అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు గర్భవతులకు ఆకుకూరలు,పప్పు దినుసులు,పాలు,గుడ్లు అందించాలన్నారు. గర్భవ తులు ఆరోగ్య సూత్రాలను పాటించి ప్రతి నెల క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. బాలామృతం,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. బేటీ పడావో,బేటి బచావో కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అనం తరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు దాద్ భీ, తులసమ్మ, హైమావతి అంగన్వాడి కార్యకర్త రుక్మిణి, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వేంపల్లె టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వేంపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి లు పాల్గొని వేంపల్లె మండలంలోని సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అయితే రోడ్ల సమస్యలు ఇంకా డిగ్రీ కాలేజీలకు సంబంధించి మరి ఇతర సమస్యలు ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లారు. దానికి ఇన్చార్జి సాధ్యమైనంత వరకు తొందరగా చేస్తామని హామీ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి ఎల్బీఆర్ భాస్కర్ రెడ్డి షేక్ ఇలియాస్ మహబూబ్ షరీఫ్ వేణుగోపాల్ రెడ్డి భాస్కర్ యాసిన్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - వల్లూరు : కోల్కత్తా డాక్టర్ ను రేప్ అండ్ మర్డర్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పనీంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గాంధీ బొమ్మ వరకు డాక్టర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పనీంద్ర మాట్లాడుతూ రక్షణ లేని డ్యూటీ చేయడానికి మహిళా డాక్టర్లు పనిచేయడం కష్టంగా ఉందని మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వేణుగోపాల్ సూపర్వైజర్ సుధాకర్, మమత స్టాఫ్ నర్సులు పెప్సీ, అనిత,సునీల్ 108 సిబ్బంది ఆశ ,ఐవరమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కడపలో క్యాండిల్స్ ర్యాలీ

విశాలాంధ్ర -కడప : కలకత్తా లోని ఆర్‌జికెఏఆర్ మెడికల్ కాలేజ్ నందు జూనియర్ డాక్టర్ మౌమితపై హత్యాచారం చేసి, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణంలో కడప జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్, వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసు సిబ్బంది క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు.

డాక్టర్ ఎమ్ఎస్ బేగ్‌కు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల లసోసియేట్ డీన్ గా పని చేస్తున్న డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ కు సన్మానం లభించింది. ఆయన బదిలీపై "డాక్టర్. ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళా శాల", బాపట్లకు అసోసియేట్ డీన్‌గా వెళ్తున్న సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ తో ఉన్న అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి అజ్మతుల్లా, అధ్యాపకులు అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, నజ్మా, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ బాషా, కె. సుబ్బా రెడ్డి, ఎన్.వి. సుబ్బా రెడ్డి, సూపరింటెండెంట్ శివరామిరెడ్డి, పి.డి డాక్టర్ రాజశేఖర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలోని నాగమ్మ నగర్ లో మథర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో శనివారం ఆశ్రమవాసులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యన్ తులసి రెడ్డి పాల్గొన్నారు.వేంపల్లి లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త రవికుమార్ తన కవల బిడ్డలు కేతన్,కేతన ల పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి

కడప ఎంఎల్ఏ మాధవి రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పర్యావరణం పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలో ఆర్ట్స్ గ్రౌండ్ దగ్గర ఉన్న జూనియర్ కాలేజీలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన్సూర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని విరివిరిగా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం హజ్రత్ ఆయేషా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై, కళాశాల యాజమాన్యం తరపున పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన పేద విద్యార్థులకు నగదు చెక్కులు మరియు బహుమతులు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పోటీ తత్వం నెలకొనాలని ఇటువంటి గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆమె అన్నారు.

మహిళా డాక్టర్ పై అత్యాచారం హత్య అమానవీయం

విశాలాంధ్ర - బద్వేలు : శనివారం బద్వేలు పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో కలకత్తాలో మహిళా డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు దేశ వ్యాప్త నిరసనకు ఐ.యం.ఎ పిలుపుమేరకు బద్వేలు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుండి డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని ప్రాణాలను కాపాడే వైద్యులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని, వైద్యులకు వైద్య సిబ్బందికి రక్షణ చట్టం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో .డాక్టర్ మీనాక్షి రెడ్డి,మహనీయుల ఆశయాల సాధన కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి పట్టణంలోని వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్య దర్శులుఎస్.ఎ సత్తార్,ఎస్. అన్వర్ భాష, పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు : సీఐ నరేష్‌బాబు

ఐదుగురు అరెస్టు, వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రామాంజనేయపురం పెన్నా నది నుండి ఇసుకను శనివారం అక్రమంగా రవాణా చేస్తున్న 5 మందిని అరెస్టు చేసి లారీ, జేసీబీ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ నరేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నేరమని, చట్టపర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు దోమల బారిన పడకుండా తగు చర్యలు :కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వై.ఓ.నందన్ తెలిపారు. శనివారం నగర పరిశీలనలో లో భాగంగా ట్యాప్ గ్యాప్ అనాల్సిస్ సర్వే నందు పాల్గొన్నారు. శాస్త్రి నగర్, ప్రకాష్ నగర్ మోచంపేట ఏరియాలో ట్యాప్ గ్యాప్ అనాల్సిస్ సర్వే నందు పాల్గొన్నారు. అనంతరం ప్రకాష్ నగర్ డివిజన్ సచివాలయం నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అడ్మిన్ మరియు ఏమినిటీ సెక్రటరీ వారితో మాట్లాడుతూ సర్వే యొక్క ప్రక్రియను పరిసించించారు. హౌస్ హెూల్డ్ ట్యాప్ కనెక్షన్ యొక్క వివరాలను ఈ ఆర్ పి లాగ్ ఇన్ నందు ఏవిదముగా నమోదు చేయాలో వారికీ పలువిధమైన సూచనలను ఇచ్చారు.టెలి కాన్ఫిరెన్స్ నిర్వహించి ట్యాప్ గ్యాప్ అనాల్సిస్ సర్వే పూర్తి చేయాలనీ అడ్మిన్, ఏమినిటీస్, ఇంజనీరింగ్ మరియు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కడప నగర ప్రజలకు దోమల నివారణ చేయుటకు డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేయు పద్ధతులను తీసుకొచ్చారు. అందులో భాగంగా నాగరాజుపేట నారాయణ కాలేజ్ బ్రిడ్జ్ వద్ద బుగ్గ వంక ప్రారంభం అంతయు కూడా దోమల నివారణ స్ప్రేయింగ్ లను ద్వారా స్ప్రేయింగ్ చేయించారు. ఈ విధంగా స్ప్రేయింగ్ చేయడం వలన దోమల నివారణ జరుగుతుందని ప్రజలకు పలు వ్యాధులనుండి రక్షణ కలిగే విధంగా చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ తెలిపారు. కడప నగర ప్రజల ఆరోగ్య విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలని వైద్యసిబ్బంది నిరసన

విశాలాంధ్ర-గాలివీడు: కోల్ కతాలోని ఆర్జీ కర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిని హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ప్రభుత్వ వైద్యాధికారిణి డా. రాధ మాధవి డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో హత్యాచార ఘటనకు నిరసనగా బస్టాండు వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బందితో కలసి మనవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై హత్యాచారం చెయ్యడం సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు.ఇంతటి పాశవిక హేయ మైన నేరానికిన పాల్పడినవారిని ఉపేక్షించ రాదన్నారు.బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకూ ఈ పోరాటం ఆగదన్నారు.ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, సీహెచ్ఓలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని పెద్దూరులో కొలువైవున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దాతలు కె.చంద్రమోహన్, ప్రశాంత్, కంచపు రమణ సహకారంతో రెండవ శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దాదాపు 300 భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రావణ మాసం కావడంతో స్వామివారి దర్శనార్థం ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు.ఆలయ అర్చకులు ఆనంద్ ఆచార్యులు మూలవిరాట్ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో టీటీడీ కళాకారులు డా.నాగేశ్వర్ రావు బృందంచే హరికథ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎద్దులపల్లి పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని మల్లేపల్లి పంచాయతీలోని ఎద్దులాపల్లి గ్రామంలో ఎంపీపీ పాఠశాలలోని జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో పాఠశాల కమిటీ చైర్మన్ గా గంప నాగరాజు, వైస్ చైర్మన్ మల్లెల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య పేర్కొన్నారు ఈ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిరెడ్డి ఎన్నికను ఏకాగ్రహించినట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కమిటీకి సహకరిం చిన కమిటీ సభ్యులు అధికారులకు తెలియజేసిన పార్టీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలమల నారాయణ యాదవ్, సుధాకర్ యాదవ్ ఆదిపోయిన గురవయ్య మల్లెల బాలకృష్ణ లింగాలదిన్నె నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం...

విశాలాంధ్ర - వల్లూరు : శ్రావణమాసం పరిష్కరించుకొని శనివారం కడప తాడిపత్రి జాతీయ రహదారి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పాలెంపల్లి నిరంజన్ రెడ్డి అన్నారు. స్వామివారికి ఉదయం నుంచి పాలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి రామాయణం ప్రవచనాలు చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

షుగర్, థైరాయిడ్ వ్యాధులకు ప్రత్యేక చికిత్స

ఎం డి డాక్టర్ కోరా చంద్ర ఓబుల్ రెడ్డి, డాక్టర్ అమరావతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :షుగర్, థైరాయిడ్ రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎం డి డాక్టర్ కోరా చంద్ర ఓబుల్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఎర్ర ముక్కపల్లె పిఎఫ్ కార్యాలయం ఎదురుగా "భాటియా డయాబెటిస్ ఎండోకేర్ సెంటర్"ను ఆయన తన తల్లిదండ్రులు కోరా ఓబుల్ రెడ్డి,కొండమ్మల చేత లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సుగర్ వ్యాధికి ప్రత్యేక చికిత్స చేయడం జరుగుతుందని చెప్పారు. చాలా మంది సుగర్ వ్యాధిని మొదటి దశలోనే చూపించక పోవడం వల్ల కాళ్ళు, చేతులు పోగొట్టుకుం టున్నారని అన్నారు.సుగర్ థైరాయిడ్ రోగులకు సులభంగా చికిత్స అందించి నయం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సెంటర్ నందు ఆధునిక సాంకేతిక పరికరాలు ఉన్నాయని వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఇక్కడే చేసి ఎంతటి వ్యాధి నైనా చికిత్స ద్వారా తగ్గించడం జరుగుతుందని చెప్పారు. గతంలో కొన్ని పరీక్షలు ఇతర రాష్ట్రాలకు చేసేవారని ప్రస్తుతం మా హాస్పిటల్ నందు అన్ని పరీక్షలు చేయబడునని తెలిపారు. అనంతరం డాక్టర్ అమరావతి ఫెథాలజిస్ట్ మాట్లాడుతూ రక్తం లో ఏ సమస్య ఉన్న చికిత్స ద్వారా నయం చేయడం జరుగుతుందని చెప్పారు. తల, గర్భాశయంలో రక్తం గడ్డ కట్టడం ద్వారా ఎదురయ్యే సమస్యలను నయంచేస్తామన్నారు. ఎందుకంటే ఇక్కడ ఆధునిక ల్యాబ్ సౌకర్యం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ పీరా, డాక్టర్ గణేష్,ఫైయాజ్ నవాజ్, డాక్టర్ ఎం వి సుబ్బారెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ రాజశేఖరరెడ్డి, మానవతా డా ఎ రామాంజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి :డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పిజి వైద్య విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.శనివారం పోరుమామిళ్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు డాక్టర్స్ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ రాములు, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ అఖిల, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ మృదుల, డాక్టర్ సృజన, పూర్వముల ప్రభుత్వ వైద్యులు హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, పోరుమామిళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రానికి టేబుల్, కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-రాయచోటి :లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో ఉండే అంగన్వాడి కేంద్రానికి శనివారం లయన్ విజయకుమారి ఆర్థిక సహాయంతో టేబుల్, కుర్చీలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి. శివారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి టేబుల్, కుర్చీలు అవసరం గుర్తించి టేబులు, కుర్చీలు కొనుగోలు చేసి అంగన్వాడి కేంద్రానికి లయన్స్ క్లబ్ ద్వారా అందజేశామన్నారు. అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి -కో ఆర్డినేటర్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ షేక్.మహమ్మద్, ఉపాధ్యక్షులు పి.హరీష్‌చంద్ర, రాంపరమేష్, నిసాద్, వెంకట్రామిరెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నాగసుధ, ఎం.శ్రీదేవి, రెడ్డిరాణి తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినందనీయం : రూరల్ సీఐ రామాంజనేయులు

విశాలాంధ్ర -రాజంపేట: సమాజ శ్రేయస్సు కోసం ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినందనీయమని రూరల్ సీఐ రామాంజనేయులు, విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతుగుంట రమేష్ నాయుడు కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే 67 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి పిలుపుమేరకు శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాత్రికేయులు ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీలు, బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పాత బస్టాండు కూడలిలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు రుచి కరమైన భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సిఐ రామాంజనేయులు, విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్, శ్రీ అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐసి వెంకటరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణ్,సంయుక్త కార్యదర్శి మందా శివయ్య,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య,సంయుక్త కార్యదర్శి తుపాకుల సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓబులేష్,యూనియన్ నాయకులు శ్రీహరి, వెంకటసుబ్బయ్య, సునీల్, నరసింహ, నాగేంద్ర, దుర్గయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బాగాది పల్లెలో భూ సమస్యలు..న్యాయం చేయాలన్న బాధితులు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండలంలోని రేకల కుంట పంచాయతీలోని బాగాదియపల్లె గ్రామానికి చెందిన కంచ నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు పడిపాటి పుల్లారెడ్డి మధ్య భూ సమస్యలు జరగడంతో గతంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది గ్రామ పెద్దలు భూ సమస్యలను ఇరు వర్గాలను పరిష్కరించేందుకు చర్యలు చేసిన ఫలితం లేకపోవడంతో ఇరువర్గాలు కోర్టును ఆశ్రయించడంతో ఇది వర్గాల వాదనను వినిపించారు. అయితే ఇటీవల పుల్లారెడ్డి వర్గం 301,302,333,366 సర్వే నెంబర్లు 12 ఎకరాల 22 సెంట్లు హక్కు మాదని దౌర్జన్యంగా నిమ్మ చెట్లు నాటడంతో అడ్డుకున్న నారాయణరెడ్డి కుటుంబ సభ్యులపై మహిళల పట్ల అమానుస్యంగా డాడీకి తెగబడ్డారని అధికార పార్టీ అండదండలతోనే దౌర్జన్యం చేశారని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కరించలేదని తనకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయంపై బ్రహ్మంగారిమఠం విలేకరులు శనివారం అక్కడికి వెళ్లి విచారించగా ఇరువర్గాల వాదనలు రికార్డులు పరిశీలించగా పుల్లారెడ్డి కుటుంబ సభ్యులకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు చూపించారు. నారాయణరెడ్డి వర్గీయులు రెవెన్యూ రికార్డు ఆర్ హెచ్ ఆర్ ఆర్ ఎస్ లో రికార్డులో వారి కుటుంబ సభ్యులు పేర్ల ఉన్నాయని అయితే పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు అధికారం అండదండలతో తనపై దౌర్జన్యం చేశారని తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని నారాయణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం పైకోర్టుకు వెళ్తామని వారు తెలిపారు. ఈ విషయం పుల్లారెడ్డిని విచారించగా తన పూర్వం నుండి మా పేరుతో భూములు ఉన్నాయని మేము సాగులో ఉన్నామని వారికి ఎలాంటి హక్కు లేకపోవడంతోనే మేము సాగు చేశామని మాపైన తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది గురి చేస్తున్నారని తమకు న్యాయం జరిగేంత వరకు మేము కూడా భూ పోరాటం చేస్తామని వారు తెలిపారు.

వ్యవసాయ అధికారులకు శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-బద్వేలు : బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో శనివారంసిద్దవటం డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం, సిద్ధవటం, అట్లూరు మండలాల మండల వ్యవసాయ అధికారులుమరియు రైతు సేవా కేంద్ర సహాయకులు తో శిక్షణ తో కూడిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం నాగరాజ,సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ మాట్లాడుతు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబిచేలా చూడాలి.వ్యవసాయంలో వినూత్న పద్దతులు పాటించాలన్నారు.క్రాప్ మోడల్ అభివృద్ధి చేయాలి.ప్రతి వారం రైతు సేవ కేంద్రం వారీగా నమోదయిన వర్ష పాతం,పంటల వారీగా సాగైన విస్తీర్ణం నివేదికలు ఖచ్చితత్వం తో సమర్పించాలి.ఉపాధి హామీలో పండ్ల తోటల పెంపకానికి 100 శాతం సబ్సిడీ ఉంది. ప్రతి మండలానికి 200 (ఒక్కొక్కటి 2 కిలోలు) పొద్దుతిరుగుడు హైబ్రీడ్స్ మినికిట్స్ మంజూరు చేయడం జరిగింది. వెంటనే అర్హులైన రైతులకు నిబంధనల మేరకు పంపిణీ చేయాలి.కౌలు రైతులకు అర్హత పత్రాలు మంజూరు చేయాలి రెవెన్యూ గ్రామాలు వారీగా , సర్వే నంబర్ ,సబ్ డివిజన్ వారీగా బీడు భూములు గుర్తించి , కారణాలు విశ్లేషించి సదరు భూముల సాగుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విలేజ్ మ్యాప్స్ తయారు చేసుకొని ప్రొఫైల్ తయరు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారులు చంద్రమోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి,రామకృష్ణయ్య 33 రైతు సేవా కేంద్ర ముల సహాయకులు , కార్యాలయ సిబ్బంది గై బువల్లి, చంద్రకళ పాల్గొన్నారు.

వైవియు ఇన్చార్జ్ విసి కె.కృష్ణారెడ్డిని తొలగించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అవినీతి అక్రమాలకు, అనైతిక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన యోగి వేమన విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి కామ ఆచార్య కె.కృష్ణారెడ్డి తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ డిమాండ్ చేశారు. శనివారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ వైవియూలో పనిచేస్తున్న ప్రొఫెసర్ కృష్ణారెడ్డి గతంలో మచిలీపట్నంలో ఉన్న కృష్ణా విశ్వవిద్యాలయంలో రిజిస్టర్‌గా పనిచేస్తున్నప్పుడు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ,గెస్ట్ హౌస్‌లో అనైతిక కార్యకలాపాలు చేసేవారన్న ఆరోపణలు ఉన్నాయని అంతేకాకుండా అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)సోదాలు చేసిందన్నారు విశ్వవిద్యాలయాలలో ఏసీబీ దాడులు చేయటం సోదరులు చేయటం చాలా అరుదు అట్లాంటిది ఏసీబీ సోదాలు చేసిందంటే ఎంతటి దుర్మార్గాలకు ఒడిగట్టారో అర్థం అవుతుందన్నారు. అక్కడ నుండి సొంత యూనివర్సిటీకి వచ్చి ఇక్కడ ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారని ప్రిన్సిపాల్‌గా నియమితులైన కొద్ది రోజుల్లోనే ప్రిన్సిపాల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో, లైంగిక వేధింపులకు పాల్పడడంతో విశ్వవిద్యాలయ అధికారులు అతన్ని తొలగించారన్నారు. ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డిపై వైవియు వేటు వేసిందన్నారు. విచారణకు కమిటి వేశారన్నారు. విచారణ కమిటీ నివేదికనివేదిక గుట్టు చప్పుడు కాకుండా దాచారన్నారు. ఉన్నత పదవులకు సీనియారిటీ విద్యార్హత పరిశోధనలు, ప్రమాణికం కాదని వ్యక్తిత్వం కూడా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన వారు విశ్వవిద్యాలయంలో ఉన్నత పదవులకు అనర్హులన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆచార్యా కృష్ణారెడ్డిని తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శివ నాగేంద్ర , ఉపాధ్యక్షులు నాగార్జున,జిల్లా ఉపాధ్యక్షులు బి అనిల్ కుమార్ , విజయ్ కుమార్, తరుణ్‌లు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ

విశాలాంధ్ర-రామాపురం: ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా చర్య తీసుకుంటామని రామాపురం ఎస్ఐ వెంకట సుధా కర్ రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక అక్రమంగా రవాణా చేస్తే జరి మానా భారీగా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఇసుక అవసరం ఉన్నవారు ముందుగా సంబంధిత అధికారుల నుంచి పర్మిషన్ పొందాలన్నారు. వాహనాలు నడిపే యజమానులు వాహనం యొక్క పర్మిట్లు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

మేనేజ్మెంట్ నూతన కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,మహా గురుకులం పాఠశాలకు సంబంధించి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీని శనివారం కళాశాల ప్రిన్సిపల్ పద్మనాభ మూర్తి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎస్ఎంసి నూతన చైర్మన్ గా ఎర్రంపల్లె మరియమ్మను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వైస్ చైర్మన్ గా బాలముని ఎన్నికయ్యారు.మహా గురుకులం పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ నూతన చైర్మన్ గా సోమిరెడ్డి పల్లె భారతిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వైస్ చైర్మన్‌గా ఎస్ విజయ భాస్కర్ ఎన్నికయ్యారు. వారిని కమిటీ సభ్యులు కళాశాల సిబ్బంది అభినందించి శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల, బసిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ముద్దనూరు : కోల్‌కతాలోని వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళనలు రోజు రోజుకీ ఉధృతమవుతున్నాయి. ఈ దారుణ ఘటనను ఖండిస్తూ శనివారం మండలంలో పిహెచ్‌సి ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా నేటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ వైద్యులకు రక్షణ కల్పించాలని కోరారు.నిందితు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో వైద్యాధికారులు శ్రీకాంత్, కరిష్మా, వైద్య సిబ్బంది, సిహెచ్‌ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో వైద్యుల ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా ఐఎంఏ (భారత వైద్య సంఘం) పిలుపు మేరకు ఎర్రగుంట్ల పట్టణంలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల్లో కొనసాగిన నిరసన ర్యాలీలో డాక్టర్లు జ్యోత్స్న, ప్రియాంక, శ్రీనాథ్ రెడ్డితో పాటు పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు ఓబులేసు, లక్ష్మీదేవి, ఎంపీహెచ్‌ఓ రవిశంకర్‌రాజు, సిహెచ్‌ఓలు, ఆశాకార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విధి నిర్వహణలో 36 గంటల పాటు శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తున్న డాక్టర్లపై ఇలాంటి అఘాయిత్యాలు జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లను మానవ మృగాలు కబళిస్తుంటే మానవత్వం మంటకలిసిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోడ్ల కూడలిలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రమాదాలకు నిలయంగా గుంతలు.. పట్టించుకోని అధికారులు

ఇబ్బంది పడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు -తాడిపత్రి ప్రధాన రహదారిపై వున్నా గుంతలకు మరమ్మతులు చేయకపోవడంతో అటు ప్రయాణికులు మరియు ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.వివరాలలోకి వెళితే జమ్మలమడుగు - తాడిపత్రి రహదారిలో నిత్యం వందలాది వాహనాలు నిత్యం ప్రయాణం చేస్తుంటాయి. మండలంలోని చిన్నకొమెర్ల గ్రామ సమీపంలో, తలమంచిపట్నం గ్రామ సమీపంలో మరియు వద్దిరాలలోని రామాలయం ఎదురుగా మూడు అడుగుల లోతు చొప్పున 6 అడుగుల చొప్పున పెద్ద మొత్తంలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. గుంతల పడ్డాచోట్లా ప్రమాదాలు కూడా నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అధికారుల దృష్టికీ తీసుకెళ్లిన రేపో మాపో అంటూ కాలయాపన చేస్తూ నిమ్మకు నీరేత్తి నట్లు వ్యావహరిస్తుండటంతో ప్రయాణికులు మరియు వాహనదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వద్దిరాల రామాలయం సమీపంలో ఏర్పడిన భారీ గుంతలో ఇటీవల కాలంలో లారీ బోల్తా పడిన విషయం పాఠకులకు విధితమే. ఇప్పటికి కైనా సంబంధిత అధికారులు గుంతలకు మరమ్మతులు చేయాలనీ ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. మరిన్ని ప్రమాదలు జరగక ముందే అధికారులు తక్షణమే స్పందించి రామాలయం ఎదురుగా వున్నా గుంతను పూడ్చి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేయాలనీ వద్దిరాల గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

అత్యాచార చట్టాలు కఠినతరం చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు శనివారం తమ ఓపీ సేవలు నిలిపి వేసి జమ్మలమడుగు రోడ్డులోని ఐఎంఏ కార్యాలయం వద్ద నుండి శివాలయం సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జీ.వీ మహేష్ మాట్లాడుతూ కలకత్తాలో వైద్యురాలిని అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యాచార సంఘటనలో నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు ఇకనైనా ఆపేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ కమిటి సభ్యులతో పాటు పెద్దఎత్తున వైద్యులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల మెరుపుదాడులు

- 18 మందిపై కేసులు రూ.2 లక్షల జరిమానా విధింపు

విశాలాంధ్ర-రాయచోటి : విద్యుత్ శాఖ డిపీఈ ఎస్ఈ శ్రీనివాసబాబు ఆదేశాల మేరకు విజిలెన్స్ డిఈ రమేష్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడిన పలు ఇండ్లలో దాడులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన దాడులలో విద్యుత్ చౌర్యానికి అక్రమ విద్యుత్తు వాడుతున్న 18 మందిని గుర్తించి వారిపై రూ.2 లక్షల జరిమానాలను విధించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎడిఈ మధులత, ప్రవీణ్ కుమార్, ఏఈలు నాగరాజు, రామాంజనేయరెడ్డి, రవి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మేము ఉండగా ఎవరు అనాధలు కాదు

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో గుర్తు తెలియని యాచకుడు మరణించి 5రోజులు గడిచిన బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం సాయంత్రం 5:00గంటలకు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్‌రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, శ్రీకాంత్, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, సుమన్ బాబు, సురేష్, మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 8297253484, 9182244150 నంబర్లకు సంప్రదించాలన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఖాజీపేట : వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఖాజీపేట మండల మరియు పరిసర ప్రాంతా ప్రజలకు పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే ఉచిత కంటి వైద్యపరీక్ష శిభిరం, ఖాజీపేటలోని మండల పరిషత్ బాయ్స్ హైస్కూల్ నందు ఆదివారం న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యుల చే ఉచితం గా కంటి పరీక్షలు చేయబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరుకుంటున్నట్లు పుష్పగిరి హాస్పిటల్ వైద్యులు తెలిపారు. అన్ని వయసుల వారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చునని శుక్లములకు ఆధునిక ఆపరేషన్లు మెల్లకన్ను ఆపరేషన్లు రేటీనా ఆపరేషన్లు కంటి నరముల ఆపరేషన్లు చిన్నపిల్లల కంటి చికిత్స ఆపరేషన్లకు ఏర్పాటు చేస్తామన్నారు. ఆపరేషన్ కు సిద్ధపడిన వారిని అదే రోజు ఆసుపత్రికి తీసుకెలతామని ఆపరేషను కొరకు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకురావలెనని తెలిపారు.

అన్నదానం మహా పుణ్య కార్యం:సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వివిధ కార్యక్రమాల పేరిట అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. శ్రావణమాసం 2వ శనివారం పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు తెలుగుదేశం నాయకుడు మస్నేరు రామాంజనేయులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రాష్ట్ర వ్యాప్తంగా మానవత సేవలు భేష్ :మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర వ్యాప్తంగా మానవత సేవా సంస్థ అందించుచున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మానవత సేవా సంస్థ వారోత్సవాలలో భాగంగా రాయచోటి పట్టణం బాలికల హై స్కూల్ నుండి మానవత సంస్థ వాహనాలతో విద్యార్థులతో ర్యాలీని మంత్రి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ కులమతాలకతీతంగా నిస్వార్థంగా నిరాడంబరంగా ప్రజలందరికీ తోడ్పాటునందిస్తుందన్నారు. మానవతా సంస్థకు తమ వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో అధ్యక్షులు ఖాదర్ బాషా,చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, కేంద్ర కమిటీ డైరెక్టర్ సభ్యులు సహదేవ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్‌రెడ్డి, మాజీ.అధ్యక్షులు చింతం వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు, ట్రెజరర్ మురళిమోహన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. వ్యవస్థాపకులు నిమ్మనపల్లి రామచంద్ర రెడ్డి,మాజీ కడప అధ్యక్షులు సుబ్బారాయుడు,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సుబ్బారెడ్డి లు హాజరైయ్యారు. ఈ ర్యాలీ గాలివీడు రోడ్ నుండి గాంధీ బజార్, నాలుగు రోడ్ల కూడలి, నేతాజీ కూడలి మీదగా బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. నేతాజీ కూడలి దగ్గర మానవహారంగా నిలబడి మానవత సంస్థ సేవలు, సమాజం పట్ల ప్రజలు చూపించాల్సిన ఆదరణ పలు విషయాలపై ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మానవతా సంస్థను ఉద్దేశించి పశ్చిమగోదావరి జిల్లాలో ఒక మారుమూలమైన ప్రాంతం అయినటువంటి జంగారెడ్డిగూడెంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు తమ వంతు సహాయంగా సేవ చేయాలన్న సహృదయంతో ఎన్.రామచంద్ర రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మానవత సంస్థ ద్వారా సేవలు అందజేయడం చాలా హర్షనీయమం అన్నారు. శాంతి ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభోత్సవం పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వారి సిబ్బంది, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు వారి సిబ్బంది, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పీలేరులో మెడికల్ మాఫియా జోరు

- మామూళ్ల కోసం ఏడాదికోసారి పర్యటిస్తున్న అధికారులు

విశాలాంధ్ర- పీలేరు : పర్యాటకుల్లాగా మామూళ్ల వసూళ్ల కోసం తనిఖీల పేరుతో డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యటిస్తుండడం వల్ల పీలేరులో మెడికల్ మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరబూయిస్తోంది. నిబంధనల మేరకు మెడికల్ షాపులు నిర్వహణ ఉందా లేదా అని తనిఖీలు చేసి జరిమానాలు విధించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన అవసరం వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగానికి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పైన ఉంది. అయితే డ్రగ్ ఇన్స్పెక్టర్ కేవలం ఏడాదికోసారి చుట్టపు చూపుగా వస్తారు తనిఖీల పేరుతో పర్యాటకుల విచ్చేసి మామూళ్ల మత్తులో వెనక్కి వెళ్లడం ఆనవాయితీగా సాగుతుంది. ఎప్పుడైనా పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు ఆ వార్తలే వారికి ఆదాయ వనరులుగా మార్చుకుని మెడికల్ షాపులపై తమదైన శైలిలో విరుచుకు పడడం బహిరంగ రహస్యం. దీంతో వారి మామూళ్ల మత్తు వదలకపోగా మెడికల్ షాపుల నిర్వాహకులకు మరింత లంచం ఇవ్వక తప్పదు అనేటువంటి పరిస్థితులను సృష్టించడం సంబంధిత మెడికల్ షాపుల తనిఖీల అధికార యంత్రాంగానికి వెన్నతో పెట్టిన విద్య అని మెడికల్ షాపుల దుకాణాల నిర్వాహకులే వాపోతున్నారు. వైద్యుడి సలహా మేరకు మందులు ఇవ్వాల్సిన మందుల దుకాణాల నిర్వాహకులు అలాంటివి పాటించకపోవడం అధికారుల మామూళ్ల వసూళ్లకు ఆధారాలుగా నిలుస్తున్నాయి. అదేవిధంగా ఎలాంటి అర్హతలు లేని వ్యక్తులు కూడా మందుల దుకాణాలలో ఫార్మసిస్టులుగా కొనసాగుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు అడిగిన మందులను అడిగినట్లు విక్రయిస్తుండడం కూడా తనిఖీల పేరుతో వచ్చే అధికారుల లంచాల మొత్తాన్ని రెండింతలు గా చేసే సందర్భాలు అని బాధితులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే మెడికల్ షాపులలో చికిత్సలు అందించడానికి అనుకూలంగా ఉన్న శంకర్ దాదా ఎంబిబిఎస్ లను తలదన్నేలా కొందరు వైద్యులతో ఒప్పందం కుదుర్చుకొని మెడికల్ షాపుల్లోనే వైద్య చికిత్సలు అందించే సందర్భాలు ఉండడం డ్రగ్ ఇన్స్పెక్టర్స్ పనితీరును ప్రశ్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఇష్టారాజ్యంగా మందుల దుకాణాలను నిర్వహిస్తూ రోగులకు మూటలు మూటలుగా మందులను అంటగట్టి రోగుల రోగులకు చిల్లులు పెట్టి పైశాచిక ఆనందం పొందే హాస్పిటల్స్ నిర్వాహకులకు డ్రగ్ ఇన్స్పెక్టర్స్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక చికిత్స కేంద్రాల మొదలు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వరకు డ్రగ్స్ మాఫియా విస్తరించడం దీనికి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ అధికారులు సహకారం ఎనలేనిదని ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు మెడికల్ మాఫియా ను అరికట్టి డ్రగ్ ఇన్స్పెక్టర్స్ కు వున్న మామూళ్ల మత్తును వదిలించాల్సిన అవసరం ఉంది

గంజాయి నాటుసారా అక్రమ మద్యంపై

ఉక్కు పాదం మోపాలి:ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి : గంజాయి, నాటుసారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాల పై ఉక్కుపాదం మోపాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు అన్నారు. అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఎస్ఈబీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాటు సారా అక్రమ తయారీ, అక్రమ రవాణా తగ్గుముఖం పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి అక్రమ మద్యం, నాటుసారా వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని, క్షేత్ర స్థాయిలో ముందస్తు సమాచార వ్యవస్థను మెరుగుపరచుకొని నిరంతర దాడులు చేస్తూ గంజాయి వంటి మత్తు పదార్థాల ఆనవాళ్ళు లేకుండా సమూలంగా అరికట్టాలన్నారు. పెండిగ్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావాలపై కాలేజీల్లో విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్‌కమల్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు, జిల్లాలోని సెబ్ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా సిఐల నియామకం

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా పరిధిలో సిఐల నియామకం మూడో పర్యాయం జరిగింది. కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ రేంజ్ పరిధిలో 39 మంది సీఐలను బదిలీలు చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న సి.ఐ శేషయ్యను కర్నూలు వన్ టౌన్ కు, జి. శంకర మల్లయ్యను కర్నూల్ విమానాశ్రయానికి, యువరాజును నంద్యాల ఎస్సీ ఎస్టీ సెల్‌కు బదిలీ చేస్తూ డిఐజి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్"

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రతిరోజు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగా"ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి మంత్రి ప్రజల సమస్యల తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని వారికి సూచించడం జరుగుతుంది

మిట్స్ విద్యార్థులకు యోగాపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు మెడిటేషన్ మరియు యోగ గురుంచి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మ కుమార్ శాంతా కృష్ణ, మోటివేటర్, బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం పాల్గొన్నారు. కార్యకమం లో ఆయన మాట్లాడుతూ శాంతి గా ఉండాలి, మనకు ఏది మంచి ఏది చెడు అను నిర్ధారించుకుని శక్తి ఉండాలి. మనస్సును ఏకాగ్రతపై తీసుకురావడానికి మెడిటేషన్ అనేది చాలా అవసరం. తద్వారా మన శరీరం మరియు మనస్సు యవ్వనం గా ఉంటాయి. భావోద్వేగాలు, భయం, కోపాన్ని నియంత్రించే ఒక భాగం మెదడులో ఉందని, ఒక వ్యక్తి ధ్యానం చేసినప్పుడు ఈ భాగం చురుగ్గా పనిచేస్తుందని, ఫలితంగా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి అని అన్నారు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఒత్తిడిని నుంచి దూరమై ప్రశాతంగా ఉండేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యకమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మదనపల్లెలో వైద్య సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-మదనపల్లి : కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని, జూనియర్ డాక్టర్ మౌమిత పై జరిగిన గ్యాంగ్ రేప్ ఆపై హత్య చేసిన ముస్కరులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రి వైద్యసిబ్బంది, ప్రయివేట్ వైద్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జమున, ఆర్ఎంఓ ప్రసాద్ రాజు ల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఓపి సేవలను బహిష్కరించి నినాదాలు చేస్తూ ర్యాలీ పురవీధుల గుండా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్లు ప్రాణాలు పోస్తారే గాని తీయరన్నారు. ప్రాణాలను పోసే డాక్టర్లను ప్రాణాలను తీయాలని చూస్తున్న ముష్కరులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ముఖ్యంగా విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి రక్షణ కల్పించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిఐని కలిసిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణానికి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ని మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థసభ్యులు, వ్యవస్థాపకులు షాహీన్ షా మర్యాదపూర్వకంగా కలిశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగేందర్ మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు అభినందిస్తూ మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు మరియు మేము సైతం స్వచ్ఛంద సంస్థ ట్రెజరర్ షాజహాన్ మాట్లాడుతూ దాదాపు నాలుగు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అన్నదాన కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్స్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మీ సహాయ సహకారాలు మాకు అందించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పీలేరు లో వైద్యుల నిరసన

విశాలాంధ్ర- పీలేరు :- కోల్ కత లో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో ఐఎంఏ పీలేరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యులు వైద్య సిబ్బంది అందరూ నలుపు దుస్తులు ధరించి ధర్నా నిర్వహించారు తదుపరి అంబేద్కర్ కూడలి లో మానవహారం గా ఏర్పడ్డారు ఇందులో ఐఎంఏ కార్యదర్శి పవన్ కుమార్ కోశాధికారి ఈశ్వర్ సురేంద్ర ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీలత డాక్టర్ నాగవేణి డాక్టర్ మంజుల డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి డాక్టర్ శివయ్య, డాక్టర్ కరీముల్లా, డాక్టర్ హరీష్ డాక్టర్ వసీం ప్రైవేటు వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా,శశిభూషణ్ రెడ్డి, డాక్టర్ అదీప్ విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ రాజా సాబ్ డాక్టర్ శ్వేత డాక్టర్ శశిధర్ రెడ్డి డాక్టర్ సందీప్ , డాక్టర్ శ్రమంత్ కుమార్ రెడ్డి,నర్సింగ్ సూపర్ సూపరింటెండెంట్ శరీంతాజ్ హెడ్ నర్సులు నర్సింగ్ సిబ్బంది పారామెడికల్ సిబ్బంది థియేటర్ సిబ్బంది జిడిఏ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది మినిస్టీరియల్ సిబ్బంది అందరూ భారీ ఎత్తున పాల్గొని నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు

మహిళా డాక్టర్లపై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-మదనపల్లి : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలోని ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ పై సామూహిక అత్యాచారం చేసి ,హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని , సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసిం హులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప డిమాండ్ చేశారు. ఆ మేరకు శనివారం స్థానిక టమోటా మార్కెట్ యార్డు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 78 సంవత్సరాల సుదీర్ఘ భారతావనిలో ఇంకా ఆడబిడ్డలకు రక్షణ లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున యువ వైద్యరాలపై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేస్తే.. కలకత్తా పోలీసులు కేవలం ఒకే ఒక వ్యక్తి పైన కేసు పెట్టి ఆ కేసు పైన రాజకీయ రంగు పులమడానికి అనేక రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని.. రాజకీయాలతో సంబంధం లేకుండా అలాంటి క్రూర మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,ముభారక్, దేవా, వాసు, రెడ్డప్ప, మురళి,రెడ్డి,అనుసూయ,రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

మండల తాహాసిల్దార్ ని కోరిన ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర- పీలేరు : కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో కలికిరి మండల తాహాసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులు చుట్టుపక్కల మండలాలలో పొలాలు కౌలుకు తీసుకుని బొప్పాయి పంట సాగు చేయడం జరిగిందని నకిలీ విత్తనాలు వేయడం ద్వారా పంట సరిగ్గా రాక చాలావరకు నష్టపోవడం జరిగిందన్నారు వీరికి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడిఏ కి కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు అయినను స్పందించకపోవడంతో నష్టపోయిన కౌలు రైతులు మండల కేంద్రాల వద్దా తాహాసిల్దార్ కి వినతిపత్రి ఇవ్వడం జరిగిందన్నారు అందులో భాగంగానే కలికిరి మండలంలో ఇవ్వడం జరుగుతుందని ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేయాలని వారు తాహాసిల్దార్ ని కోరారు స్పందించిన తాహాసిల్దార్ నష్టపోయిన రైతులు వివరాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కౌలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కౌలు రైతులు రమణరాజు,రెడ్డాప్ప, రమణయ్య, ఆదినారాయణ, నరసిం హులు, నాగ మోహన్ తది తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో వైద్యుల నిరసన

విశాలాంధ్ర- పీలేరు : పీలేరులో క్రొవొత్తులతో వైద్యుల నిరసన చేశారు. పీలేరు పట్టణంలోని ప్రభుత్వ,ప్రవేట్ వైద్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైద్యులు అందరు క్రొవోతులు చేత పట్టి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా నిర్వహించి తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఐఎంఏ పీలేరు శాఖ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ మాటలాడుతు వైద్యులపై దాడులు పెరుగుతున్నాయని,అలాగే ట్రైని వైద్యురాలు పై నిందితులు హత్యాచారం చేయడం,దాడి చేసి చంపడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు కన్నవారి కంటే ఎక్కువ చూసుకొని మెరుగైన వైద్యం అందిస్తారని,అలాంటి వైద్యులపై దాడులు,హత్యాచారాలు, చేయడం హేయమైన చర్య అని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలూ వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. వైద్యులకు సంఘీభావంగా ప్రజా సంఘాలు, ప్రజలు తమ మద్దతు ను తెలియజేశారు.ఐఎంఏ కార్యదర్శి పవన్ కుమార్ కోశాధికారి ఈశ్వర్ సురేంద్ర ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీలత డాక్టర్ నాగవేణి డాక్టర్ మంజుల డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి డాక్టర్ శివయ్య, డాక్టర్ కరీముల్లా, డాక్టర్ హరీష్ డాక్టర్ వసీం ప్రైవేటు వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా,శశిభూషణ్ రెడ్డి, డాక్టర్ అదీప్ విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ రాజా సాబ్ డాక్టర్ శ్వేత డాక్టర్ శశిధర్ రెడ్డి డాక్టర్ సందీప్ , డాక్టర్ శ్రమంత్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని పిసిఎస్ఎస్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని చెడు అలవాట్లకు, చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎస్ అల్లావలి,సాదుల్లా భాష, రెడ్డయ్య, నాగేశ్వర, అధ్యాపకులు సహదేవరెడ్డి, కళ్యాణి, శాంతయ్య,సుందరం గంగిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐగా బాధ్యతలు చేపట్టిన మోహన్

విశాలాంధ్ర -ఖాజీపేట: ఖాజీపేట అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో శనివారం ఉదయం ఆర్. మోహన్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఖాజీపేటకు వచ్చారు. గతంలో మైదుకూరు పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ. గా విధులు నిర్వర్తించారు. ఆర్.మోహన్ కు ఖాజీపేట ఏఎస్ఐ నాగరాజు పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. శాలువ, పూలమాలతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులోఉంటామన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా

- నూతన సిఐ పశుపుల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు, రాజంపేట డిఎస్పి ఆధ్వర్యంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని రూరల్ నూతన సిఐ పశుపుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం వరలక్ష్మి వ్రతం పండుగను పురస్కరించుకుని రూరల్ సిఐగా పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఏవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. సర్కిల్ లోని సిబ్బంది సహకారంతో శాంతి భద్రతలను కాపాడుతానన్నారు. స్థానిక సిబ్బంది సిఐ వెంకటేశ్వర్లు పనితీరు అద్భుతం అని ప్రశంసించారు. పోలీసు సిబ్బంది అనిల్, మహేష్, గిరి, సుమన్, తదితరులు పుష్ప గుచ్ఛాలు అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

4వ రోజు స్టాఫ్ నర్స్ నియామకాల కౌన్సిలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర -కడప : కడప వైద్య, ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో శనివారం ఆ శాఖ ఆర్డీ కార్యాలయంలో నిర్వహించిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ల 5వ విడత నియామకాల కౌన్సిలింగ్ ప్రశాంతంగా సాగింది. 5వ విడత కౌన్సెలింగ్ 4వ రోజు సంబంధించి ఆ శాఖ సిబ్బంది పక్కాగా నియామకాలను చేపట్టారు.ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను స్వయాన పరిశీలించారు. స్వయాన రీజనల్ డైరెక్టర్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం గమనార్హం. కాగా నాల్గవ రోజు 52 మంది స్టాఫ్ నర్సులులకు గాను కౌన్సిలింగ్ లో 43 మంది హాజరయ్యారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం:ఆర్డీ

కౌన్సిలింగ్ సందర్బంగా రీజినల్ డైరెక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఐదవ విడత కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ రీజనల్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన పులివెందుల,మదనపల్లి,ఆదోని మెడికల్ కాలేజ్లలో నియమించనున్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీసు సూపరిండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వై. అతావుల్లా వి.సి .బతనయ్య, రవికుమార్,ఏ ఎస్ ఓ కరుణాకర్,ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంత ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి: తహసిల్దార్కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప మండల పరిధిలోని చిన్న చౌక్ గ్రామ పొలం సర్వే నెంబర్ 1130 లో మూడు ఎకరాలకు పైబడిన ప్రభుత్వ స్థలం క్రమేపీ అన్యాక్రాంతమవుతున్నదని, భూ పరిరక్షణకు తగు చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కడప తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నారాయణ రెడ్డికి సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. సార్వత్రిక ఎన్నికల హడావిడిలో అధికారులంతా ఉన్నప్పుడు నగరంలో భూ కబ్జాదారులు మరింతగా భూ అక్రమాలకు తెరలేపారన్నారు. ఉర్దూ బాలుర గురుకుల పాఠశాల దగ్గర సాగర్ కాలనీ వద్ద కోట్లాది రూపాయలు విలువచేసే మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ బోర్డును తొలగించి , కంప చెట్లను బుల్డోజర్ తో పెకలించి పునాదుల నిర్మించుకొని రూములు కట్టుకుంటూ, నకిలీ పొజిషన్ సర్టిఫికెట్లు సృష్టించుకుని, కరెంటు మీటర్లు బిగించుకొని వ్యాపారంగా యదేచ్ఛగా భూ దందా కొనసాగిస్తుంటే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తున్నదని విమర్శించారు. సంబంధిత భూ ఆక్రమణదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేసి, అన్యాక్రాంత ప్రభుత్వ భూమిని వారం రోజుల్లో స్వాధీనం చేసుకోకపోతే సిపిఐ నేతృత్వంలో ఆందోళన చేపడుతా మన్నారు. భూ కబ్జాదారుల నుండి ఈ ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు చుట్టూ ముళ్ళ కంచె వేసి ప్రజా అవసరాల కోసం వినియోగించాలని గతంలో అనేకమార్లు సిపిఐ విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పాలకులు లేరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు కేసీ బాదుల్లా, వుద్దె మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు కె.లింగన్న, వి.భాగ్యలక్ష్మి, పి. అంకుశం, మురళి తదితరులు పాల్గొన్నారు.

నలుగురు ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

విశాలాంధ్ర - ఖాజీపేట : కడప డివిజన్ పరిధిలోని లంకమల్ల అటవీ ప్రాంతంలో ఖాజీపేట సెక్షన్ పరిధిలోని బయనపల్లి బీట్, కొండపేట తెలుగు గంగ కెనాల్ వద్ద ఎర్రచందనం అక్రమ రవాణాకు సిద్ధం చేస్తున్న స్మగ్లర్ల నుండి 10 ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన ఏపీ 02 ఎబి 2233 నంబర్ గల చవర్లేట్ కారుతో పాటు పైలట్ చేస్తున్న రెండు మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ గురు ప్రభాకర్ తెలిపారు. అదేవిధంగా నాగపట్నంకు చెందిన పత్తూర్ నాగభూషణం, కె సుంకేసులకు చెందిన గౌకన్న శ్రీనివాసుల రెడ్డి, వేంపల్లి కాపు వీధికి చెందిన దుంపల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కుప్పాలపల్లికి చెందిన కుడుమల శ్రీనివాసరెడ్డి అనే నలుగురు స్మగ్లర్లను లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. స్మగ్లర్ల పై దాడుల్లో పారిపోయిన అద్దంకి నిఖిల్ కుమార్ అనే స్మగ్లర్ ఆచూకీ కోసం స్క్వాడ్ పార్టీలు గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ క్షేత్ర అధికారి నయీం ఆలీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ టి నాగరాజు , ఎస్ .కాజా రహమతుల్లా, ఎన్.రవిచంద్ర, బీట్ ఆఫీసర్స్ శోభారాణి , వెంకటేశు, బాలచెన్నయ్య, లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మృతిపై వైద్యులు వైద్య సంఘాలు నిరసన

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆగస్టు 9వ తేదీన కోల్ కతాలో వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జమ్మలమడుగు ప్రభుత్వ ఆసు పత్రి ఆవరణ నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు శనివారం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, మరియు వైద్య సంఘాలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా,డాక్టర్ వి.కిరణ్ కుమార్, డాక్టర్ ఎం.హరికృష్ణ, డాక్టర్. జి.ఏ.అగస్టిన్ రాజ్ మాటాడుతూ ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఒకరి కంటే ఎక్కువ మంది దీని వెనుక ఉండి ఉంటారని భావిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఐ క్యాంబెల్ ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ప్రవేట్ ఆసుపత్రి సంఘం సభ్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై అలుపెరిగిన పోరాటం ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర - సుండుపల్లె : ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పల్లం చందు,ఆధ్వర్యంలో ఏపీయూ డబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గుర్భిణీలకు పండ్లు బ్రేడ్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి పల్లం చందు మాట్లాడుతూ రాష్ట్రంలో పాత్రికేయుల సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసూన్న ఏకైక సంఘం ఏదైనా ఉందంటే అది ఒక్క ఏపీయూడబ్ల్యూజే అన్నారు. కేవలం 37 మంది సభ్యులతో ఏర్పడిన 2014లో రాష్ట్ర విభజన జరిగే సమయానికి 16,400 మందికి పైగా సభ్యులతో ఐ.జే.యు.అనుబంధ రాష్ట్ర సంఘాలలో అతిపెద్ద యూనియన్ గా గుర్తింపు పొందిందన్నారు.2024 డిసెంబర్ 31 నాటికి కార్మిక శాఖకు సమర్పించిన యాన్యువల్ రిటర్న్ ప్రకారం 9,300 మంది సభ్యులతో ఏపీయూడబ్ల్యూజే దేశంలోనే అతిపెద్ద యూనియన్ గా కొనసాగుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హసన్ వలీ,ఏపీడబ్ల్యూజే గౌరవ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయక్,ఉపాధ్యక్షుడు యూసుఫ్, సహాయ కార్యదర్శులు సిగా రెడ్డి శేఖర్,వెంకటేష్,కార్యవర్గ సభ్యుడు రవీంద్ర రాజు, ఆదినారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించాలి

విశాలాంధ్ర - మైదుకూరు : ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వారు మైదుకూరు పరిదిలో ప్రజలకు మట్టి తో చేసినటువంటి వినాయకుడిని మాత్రమే పూజించాలి అని మన పర్యావరణం పరిరక్షణ మన బాధ్యత మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలి అని తెలియజేశారు. కళాజాత వారు పాటల ద్వారా మాటల ద్వారా ప్రజలకు చాలా చక్కగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన విగ్రహాలనే తమ ఇంట్లో పూజించాలని వారు గుర్తు చేశారు ఇందుకు ముఖ్యులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ పి.శ్రీనివాసులు, ఏఈ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళజాతర బృందం సభ్యులు రవి. వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన : పసుపులేటి శంకర్

విశాలాంధ్ర-రాజంపేట: విద్యార్థిని విద్యార్థులకు జాతీయ సమగ్రత వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలని రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని రీజెన్సీ నలంద కళాశాలలో రీజన్సీ నలంద విద్యాసంస్థల చైర్మన్ జి ఎన్ నాయుడు ఆదేశాల మేరకు కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ సమైక్యత అనేది ఒక దేశ పౌరులలో ఒక సాధారణ గుర్తింపు గురించి అవగాహన మతాలు కులాలు, ప్రాంతాలు వివిధ భాషల మాట్లాడే వారైనా అందరూ ఒకరేదని ప్రజలు గుర్తించగలరనే భావన అన్నారు. బలమైన సంపన్న దేశాన్ని నిర్మించడానికి జాతీయ సమైక్యత ఎంతో ముఖ్యమన్నారు. వివిధ జాతులు కులాలు, మతాలు ఆలోచనలు ప్రజలను ఏకం చేసి దేశాన్ని ఒకే అస్తత్వంగా మార్చడంలో సహాయపడుతుందన్నారు. భారతదేశంలో సంస్కృతి భాష మతం కులం ప్రజలు వంటకాలతో సహా అనేకంశాలలో దేశం విభిన్నంగా ఉన్నందున ముఖ్యమైనది అన్నారు. భారతదేశంలో ని వ్యక్తులు సమూహాలు భౌతిక జనాభా లక్షణాలలో వారి ప్రవర్తన విధానాలలో ఒకదానికొకటి విభిన్నంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తేవాలి

విశాలాంధ్ర -కడప : దేశంలో మహిళలకు భద్రత లేకుండా క్షణక్షణం ఒక గండంలా గడిపే పరిస్థితి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ట్రగుల్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గగ్గుటూరు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ ఈనెల 8న కోల్కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య ఘటనను ఖండిస్తూ నేడు దేశవ్యాప్తంగా వైద్యుల నిరసన నేపథ్యంలో దుర్మార్గపు ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. వైద్య వృత్తిలో ఉన్న వారిని కాపాడేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ వైద్య సేవలను నిలుపుదల చేస్తూ తమ నిరసనను కొనసాగిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్ ట్రగుల్ కమిటీ జరుగుతున్న నిరసనలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 18 19 వరకు మూడు రోజులు పాటు నల్ల రిబ్బన్లతో విధులకు హాజరవుతామని తెలిపారు .ప్రాణాలు కాపాడే వైద్యులను, నర్సింగ్ అధికారులపై ధ్బర్యులకు పాల్పడుతూ, హింసాత్మక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అగాయిత్యాలకు పాల్పడడం ప్రాణాలు తీయడం వంటి అత్యంత అమానుషమైన ఘటనలు భవిష్యత్తులో జరగకుండా వైద్య శాఖలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక చట్టాన్ని రూపొందించి వారికి రక్షణ కల్పించాలన్నారు. ఉత్తరాఖండ లో విధులు పూర్తి చేసుకొని ఇంటికి వస్తున్న స్టాఫ్ నర్స్ పై ఒక మానవ మృగం అత్యాచారం చేసి చున్నీతో మెడ బిగించి హత్య చేయడం, సమాజంలో ఆడపిల్లలు బయటకు తిరగడానికి కూడా భయపడే వాతావరణం ఏర్పడిందన్నారు. ఇటువంటి ఘటనలు జరిగిన తర్వాత బాధపడే కన్నా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రగుల్ కమిటీ కడప జిల్లా స్టాఫ్ నర్సులు సంధ్య,కెజియా, తులసి,శ్రీ,ఉష పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444